# దైవ నిర్ణయం



"ప్రియమైన శారదా,

చాలా కాలంనుండి మీతో యీ సంగతి చెప్పుదామనుకొంటున్నాను. కాని మీతో ముఖాముఖీని యీ సంగతిని చెప్పే ధైర్యం చాలక యీ ఉత్తరం ద్వారా తెలియచేస్తున్నాను.

మొదటిసారిగా మిమ్మల్ని చూసినప్పుడే, మీరంటే అనేక విధమైన అభిమానం, ఎన్నో ఆత్మీయురాలిని చూస్తున్నట్టు 'ఫీ' లయ్యాను. ఆ విధంగా అనుకోవటానికి కారణం ఎంత ఆలోచించినా తెలియలేదు. ఒకవేళ పూర్వ జన్మలో మనము ఆత్మీయులమేమో అన్న అనుమానం కూడా అప్పుడప్పుడు కలక్కపోలేదు. ఒక్క రోజైన మిమ్మల్ని చూడకపోతే ఆ రోజంతా వెనుపడే దాన్ని, ఆ వేదన... చెప్పాలంటే నా సాధ్యంగాదు. ఇన్ని మాటలు చెప్పేకంటే 'మీరులేని నా జీవితం వృధా' అని చెప్పటం మంచిదేమో అనుకుంటున్నాను.

మీరు సావధానంగా ఆలోచించి యే సంగతీ త్వరలో తెలియచేస్తారు గదూ!

ఇట్లు

ఎప్పటికీ మీ"

"ఏమండీ చదివారా! మా ఆఫీసులో యింతటి బుద్ధిమంతులున్నారా. కాస్త అందమయిన అమ్మాయి కనపడితే చాలు, ఈ మొగాళ్లు సిగ్గు, అభిమానం, ఆత్మగౌరవం అన్నీ వదులుకొని కుక్కల్లాగా వెంటపడతారు. అది చాలక ప్రేమలేఖలు కూడానా! తగినటు బుద్ధి చెప్పండి లేకపోతే ఆ పని నేనే చేయాల్సి ఉంటుంది."

శారదకు కోపంలో తానేమి మాట్లాడుతోందో కూడా తెలియటంలేదు అందమయిన ఆమె ముఖం కోపంతో ఎర్రనై మరీ అందంగా కనపడుతోంది. ఆమె పల్చని పెదవులు కోపంతో వణికిపోతున్నాయి

శారద కోపాన్ని చల్లార్చటం ఆఫీసు మేనేజరు వెంకట్రావుకు తెలియటంలేదు. అసలు తన తప్పు లేకపోతే తన ఆఫీసులో యింత అందమయిన అమ్మాయికి ఉద్యోగమివ్వడమేమిటి. ఇప్పుడవన్నీ ఆలోచించి లాభంలేదు

"ఏమండీ....."

"శారదా మీరు యింకా అనవసరంగా కోపం పెంచుకోవద్దు. ఈ ఉత్తరం వ్రాసిందెవరో తెలుసుకోవటం కష్టం. అతనెవడో సంతకం కూడా పెట్టలేదు. ఈ సంగతిని యీ సాయంత్రంలోపలే తేల్చేస్తాను. కాబట్టి సాయంత్రందాకా ఓపికపట్టి, మీ పనిని మీరు మామూలుగా చేసుకోండి. వెళ్ళండి."

"రూపెనగుంట"

ఆమె మాటలకు అతను మధ్యలోనే ఆపాడు. లేకపోతే ఆ కోపంలో ఆమె యింకేమైనా మాట్లాడవచ్చు అప్పుడు తను చాలా బాధపడవల్సి ఉంటుంది.

'తప్పకుండా సాయంత్రంలోపల తేల్చేయండి" శారద ఎందుకైనా మంచిదని కోపం తగ్గించుకొని నెమ్మదిగా వెళ్లి తన స్థానంలో కూర్చుంది.

సాయంత్రం అయింది. అందరూ బల్లమీద పుస్తకాలు తాళాలు పెట్టి సర్దుతున్నారు. 'యిళ్ళకు వెళ్ళవచ్చునుగదా" అని.

'మిమ్మల్నందరిని అయ్యగారు పిలవమంటున్నారు' అని ప్యూను వచ్చి చెప్పగానే అందరికీ ఆశ్చర్యం వేసింది.

'గత 20 యేళ్ళ సర్వీసులో సహచరులందర్నీ ఒక్కసారి పిలిపించటం యేమీ జరగనే లేదు! అనుకుంటూ [illegible] యుద్ధానుమానాలు. అందరికీ ఆశ్చర్యంకల్గింది.

ఒకళ్ళ మొహాలు ఒకళ్లు చూసుకున్నారు. ఎవ్వరికీ ఎందుకో తెలియలేదు. అందరూ వెళ్లి మేనేజరు గుంపుగా నిల్చున్నారు.

అందరితోపాటు శారదకూడా వెళ్ళింది మేనేజరు ఆమెను ఒక కుర్చీలో కూర్చోమన్నాడుగాని, ఆమె ఒకపక్కగా నిల్చుని అందర్నీ పరీక్షగా చూస్తోంది. 'వీళ్ళలో ఎవరు వ్రాశారా ఆ ఉత్తరాన్ని' అని.

వెంకట్రావుకు యేవిధంగా యీ సంగతి తేల్చుకోవాలో అర్థంకాలేదు. అతనికి ఇటువంటి పరిస్థితి రావటం ఇదే మొదటిసారి.

రెండునిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి అందరికీ చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎవరికీ తమనెందుకు పిలిపించాడో అర్థం కాలేదు "ఉరికి నిల్చోపెట్టడానికా" అని కొందరికి అనుమానం కలిగింది.

మేనేజరు జేబులోనుండి తీసి ఆ కాగితాన్ని బల్లమీద పెట్టాడు. దాన్ని చూడగానే అప్పారావు మొహం పాలిపోయింది. ఈ సంగతిని ఎవరూ కనిపెట్టలేదు, ఒక్క కృష్ణమోహన్ తప్ప అతను చిన్నగా మనస్సులో నవ్వుకున్నాడు.

"మేనేజరు ఓ నాటకం ప్రదర్శించుతున్నాడు. ఏమంటాడో" అని అందరూ ఎదురుచూస్తున్నారు.

"మీరందరూ చాలా బుద్ధిమంతులు" అని యింతకాలం నుండి నేననుకుంటున్నాను. కాని మీలో ఎవరో ఒకరు...ప్రస్తుతం అతనెవరో యింకా తేలలేదు ..చాలా తెలివితక్కువపని చేశారు. అటువంటివారు యీ మన ఆఫీసులో వున్నారంటే మన ఆఫీసు పేరు ప్రతిష్ఠలు పోతాయి అటువంటివాడికి తగిన బుద్ధి చెప్పాలి"

అతను యీమాటలను చాలా నెమ్మదిగా అన్నాడు అందరివైపు చూస్తూ.

కాని ఆ తెలివితక్కువపని ఎవరో, ఎవరు చేశారో ఎవ్వరికీ తెలియలేదు ఇద్దరికి తప్ప.

మేనేజరు ఆ కాగితాన్ని తీసి మళ్ళీ పెద్దగా అందరికీ చదివి వినిపించాడు.

"కింద సంతకం మాత్రం చెయ్యలేదు. దయచేసి యీ ఉత్తరాన్ని వ్రాసిందెవరో చెప్పండి" మేనేజరు చాలా కోపంగా అన్నాడు.

అందరికీ తల తిరిగిపోయింది. కృష్ణమోహన్ బుర్ర వేడెక్కిపోయింది. "ఇదేమిటి అప్పారావు యింత పని చేసాడు. తనకు ప్రేమలేఖ రాయటంచేత కాక, నాచేత రాయించుకొని సంతకం కూడా పెట్టకుండా ఆమె డ్రాయరులో పడేస్తాడా. ఒకవేళ మరచిపోయాడేమో."

"త్వరగా చెప్పాలి. లేకపోతే మీ అందరి చేవ్రాతను పోల్చిచూస్తాను. అప్పటికైనా తేలకపోదు." మేనేజరు కోపస్వరం కృష్ణమోహన్ను ఆలోచనలనుండి యీ లోకంలోకి తెచ్చింది.

కృష్ణమోహన్ పని చాలా అధ్వాన్నంగా ఉంది. అప్పారావువైపు ఓసారి జాలిగా చూశాడు. కాని అతను తనకేమీ సంబంధం లేనట్లు దృష్టిని మరోవైపుకు తిప్పుకున్నాడు.

"ఇక లాభంలేదు. అప్పారావు నన్ను చాలా మోసం చేశాడు. ఆ ఉత్తరం నేనే వ్రాశానని చెప్పు" కృష్ణమోహన్ మనస్సు అతనికి బోధచేస్తున్నట్లుంది

"ఆ ఉత్తరం వ్రాసింది నేనే" అతని కంఠం కొద్దిగా వణికింది. అందరి దృష్టి కృష్ణమోహన్ వైపు మళ్ళింది.

మేనేజరుకు యీ మాటలు వినేసరికి చాలా ఖంగారు కలిగింది. "నిజంగా నీ కృష్ణమోహన్ యింత ఘోరమైన పని చేశాడా! అంతటి బుద్ధిహీనుడా! యేమిటో. ఎంత మంచివాళ్ళకయినా ఒక్కొక్కప్పుడు దుర్బుద్ధి కలుగుతుంది కాబోలు." అతని స్నేహితులో మేనేజరుకు తోచలేదు.

"శారదా నీకు ఈ ఉత్తరం వ్రాసిందెవరో తెలిసింది కదా! అతనేవిధంగా సత్కారం చాలో నాకు తోచటంలేదు. కాబట్టి ఆపనేదో నీవు చేసేయి" మేనేజరు ఆ భారాన్ని శారదకే యిచ్చాడు.

శారద ఆలోచిస్తోంది. తన దృష్టిలో కృష్ణమోహన్ చాలా మంచివాడు. 'ఈ సంగతి ఆమె ఆఫీసులో చేరిన మొదటి రోజునే గ్రహించింది. యేమి మాట్లాడాలో తోచలేదు.

అందరూ తనవైపు ఓ విచిత్ర జంతువును చూస్తున్నట్లు చూస్తుంటే కృష్ణమోహన్ మనస్సు చాలా బాధపడింది. అతనికక్కడ నిల్చో బుద్ధిపుటలేదు. ఒకవేళ వుంటే శారద నోటినుండి యెటువంటి మాటలు వినవలసి వుంటుందో.

"శారదగారూ! నేను చాలా బుద్ధి తక్కువపని చేసాను. ప్రపంచంలో యేపాటి బుద్ధిజ్ఞానమున్న మానవుడు కూడా చెయ్యతగనిపనిని నేను చేయాల్సివచ్చింది. అందుకు యిప్పుడు పశ్చాత్తాపపడి లాభం లేదు. నేను చేసిన యీ తప్పును మీరు క్షమించలేరు. క్షమించమని అడగటం కూడా సిగ్గుచేటు మీ అందరిముందూ నిల్చోటానికి కూడా సిగ్గు వేస్తోంది."

అని కృష్ణమోహన్ వాళ్ళనే మాటలు యేవి వినిపించుకోకుండా గబగబా వెళ్ళిపోయాడు.

* * *

కృష్ణమోహన్ కాళ్ళు అలవాటు ప్రకారం పార్కులోకి దారితీశాయి. అతను వెళ్ళి ఒక మూలగా బెంచీమీద కూర్చున్నాడు. ప్రతిరోజూ హాయినిగొలిపే ఆ పార్కు వాతావరణం ఆరోజున అతనికి చాలా విసుగు కల్గించింది. రేడియోలోనుండి కమ్మగా వినవస్తున్న 'సుగమ సంగీతం' అతనికి మరింత విసుగును కల్గించింది. అతను నెమ్మదిగా లేచి యింటిముఖం పట్టాడు

అతను ఆలోచిస్తూ పరధ్యానంగా నడుస్తున్నాడు. 'ఇప్పుడు యింటికి వెళ్ళి యేం లాభం. ఇంకా 6 గంటలయినా కాలేదు.' అని ఆలోచించి అతను కృష్ణానదివైపు నడక సాగించాడు.

అతను మనుష్యులు యెవరూ లేని చోట కూర్చున్నాడు. అతనికి అనుకోకుండా అప్పారావు గుర్తుకు వచ్చాడు

"వెధవ! ఆఫీసులో నా పరువు ప్రతిష్ఠలు తీసిపారేశాడు తన స్వార్థానికి, తెలివితక్కువతనానికి నన్ను బలిచేశాడు. అయినా అది తప్పు. లేకపోతే వాడు రాసి యిమ్మన్నాడు గదా అని యేమీ ఆలోచించకుండా నే రాసియివ్వటమే! అందులో ప్రేమలేఖ—ఛా.. ఛఛ."

శారద పేరు గుర్తుకు రావటంతోటే అతను చాలా బాధపడ్డాడు. "శారద యెంతో మంచిదికదూ, అబ్బ! చాలా—చాలా మంచిది. నలుగురితో యేమిటి—అందరితో చాలా చనువుగా మాట్లాడుతుంది ప్రత్యేకంగా శారదను తలచుకుంటే చాలా అభిమానం, గౌరవం. అటువంటిదానితో నింత నీచమైన పని చేశానంటే యెంత బాధపడుతుందో. మళ్ళీ యెప్పుడైనా తన ముఖంవంక చూస్తుందా? ఆమె తనను క్షమించినా, క్షమించకపోయినా—ఆమె నావంక చూసినా, చూడకపోయినా, తాను ఆమె ముఖంవంక యేముఖం పెట్టుకొని చూడగలడు, చూడలేడు...ఇక యీ జన్మలో అది జరగదు."

"శారదను తను యింక యీ జన్మలో చూడటమనేది జరుగదు. చూడలేను కూడాను." ఆలోచించి, ఆలోచించి అతను ఒక నిశ్చయానికి వచ్చాడు.

మర్నాడు మామూలుగా అందరూ

---

టీచరు: ఏరా, రాముడూ మామిడిచెట్టెక్కావు?

రాముడు: మా ఆవుకు గడ్డి కోసం సార్!

టీచరు: గడ్డి మామిడిచెట్లమీదుందునా?

రాముడు: లేదు గనుక దిగివస్తున్నాను సార్!

సి. యం. వెంకటేశ్వర్లు.

---

# ★ దైవనిర్ణయం ★

యెవరి స్థానాల్లో వారు కూర్చున్నారు. ఆఫీసులో-ఒక్క కృష్ణమోహన్ తప్ప.

"ఒకవేళ తానుచేసిన పనికి తన ముఖం మళ్ళీ చూడలేక, తలెత్తుకొని నలుగురిలో తిరగలేక కొంపతీసి ఆత్మహత్య లాటిది చేసుకోలేదుకదా నా కృష్ణమోహన్" ఈ ఆలోచన మనస్సులోకి వచ్చేటప్పటికి శారదకు కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. వచ్చే యేడుపును దిగమింగుకొని "అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడు" అనుకొని నిగ్రహంతో తనపనిలో మునిగిపోవటానికి ప్రయత్నించింది.

అదేరోజు మధ్యాహ్నానికల్లా ఆ ఆఫీసులో అందరికీ కృష్ణమోహన్ తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చాడని తెలిసింది. ఆ సంగతి తెలియగానే శారద కొద్దిగా బాధపడ్డా, కృష్ణమోహన్ తానూహించినట్లు యే ప్రమాదకరమైన పని చెయ్యకుండా క్షేమంగానే వున్నందుకు చాలా సంతోషించింది.

కృష్ణమోహన్ 'రాజీనామా' కాగితం మేనేజరును చాలా కలవరపరిచింది. ఆ ఆఫీసు మేనేజరు చేయవలసిన కొన్ని ముఖ్యమైనపనులన్నీ అతి సమర్థతతో కృష్ణమోహనే యింతకాలంనుండీ చేస్తూ వస్తున్నాడు. "యేవిధంగానైనా మళ్ళీ కృష్ణమోహన్‌ను ఉద్యోగంలోనికి వచ్చేటట్లు చేయాలి. మరింకెవరూ అతనిలాగా యింత నమ్మకంగా పనిచేయలేరు" మేనేజరు ఆలోచించి ఆలోచించి యీ నిశ్చయానికి వచ్చాడు.

ఆరోజు సాయంత్రం ఆఫీసు మూసివేయగానే మేనేజరు అప్పారావును అడిగి కృష్ణమోహన్ యింటి అడ్రెస్ తీసుకొని కారులో వెళ్ళాడు. సమయానికి కృష్ణమోహన్ యింట్లోనే వున్నాడు. అతనికి మేనేజరును చూడగానే చాలా ఆశ్చర్యం కలిగింది. యేమి మాట్లాడాలో తోచలేదు. మాట్లాడకుండా తనగదిలోకి తీసుకొనిపోయి కుర్చీ చూపించాడు కూర్చోమని.

"చూడండి కృష్ణమోహన్! మనం మానవమాత్రులం. పొరపాట్లనేవి మానవ సహజం. తెలిసో తెలియకో ఒక తప్పు చేసినందుకు యింతబాధపడటం దేనికి?"


తన ముఖంవంక చూడటానికి కూడా సిగ్గుపడుతున్న కృష్ణమోహన్‌ని చూసేటప్పటికి వెంకట్రావుకు చాలాబాధ కలిగి కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

కృష్ణమోహన్‌కు చాలా బాధకలిగింది. తను తనకోసం యేం చేయలేకపోయినా అందరూ యీ పని తాను కావాలనే చేశాడని అనుకుంటున్నందుకు.

వెంకట్రావు మళ్ళీ మొదలు పెట్టాడు.

'జరిగిపోయిన దానికి యిప్పుడు బాధపడి లాభంలేదు. మీరు ఉద్యోగం మానేసినంత మాత్రాన యేమిటి లాభం? ఊరికే యింట్లో కూర్చున్నంత మాత్రాన మీరు మనశ్శాంతిని పొందగలుగుతారా? కాబట్టి మీరు మళ్ళీ ఉద్యోగం చేసేది మంచిది. మీ రాజీనామా యింకా పై ఆఫీసుకు పంపలేదు. కాబట్టి దయచేసి మళ్ళీ మీరు మీ ఉద్యోగంలో చేరండి"


## మీ సొమ్మునకు మేలైన విలువ




మీరు కొనుటకు వెచ్చించిన సొమ్ములోని ప్రతి రూపాయికి ప్రతిఫలముగా మీకు నెలలకు తరబడి శ్రమనీయక, అధిక కాలం పనిచేసే బ్యాటరీయే సరసమైన ధరగల బ్యాటరీ. ఈ పనినే సమ్యకంగా చేసేది సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ. తయారీలో నిశితమైనపరీక్షలకు గురిచేయబడినది గాన, ఎక్కువ శక్తి నిల్వచేసి, శక్తివంతంగా పనిచేయునట్లు నిర్మింపబడినది.

* అధికకాలం మనగల పి వి 95 అలాయి ప్లేట్లు
* సామాన్యంగా చెడిపోని పోర్విక్ సెపరేటర్లు
* తాకిడికి తట్టుకొనగల గట్టి రబ్బరు కంటెయినర్లు

## సిల్వర్ ఎక్సైడ్

IS 395

ఇతర బ్యాటరీలు నిల్చినా ఇదిమాత్రం ఇంకా పని చేస్తూంది.

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్. EBSC 21

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రములకు ప్రధాన ఏజెంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.



## అతి చౌక! త్వరపడండి!

మంచి సువాసనలుగల రూ 12 లకు అమ్ముచున్న 4 రకాల నుంచి అత్తరు సీసాలు, అందరికీ తెలియజేయుటకుగాను, ఇప్పుడు రూ 6 లకే యివ్వబడు చున్నాయి. పోస్టుఖర్చులు సహితం ఇవన్నీ మీరు రోజూ వాడినా, ఒక సంవత్సరం ఆనందించుటకు సరిపోవును. రోజుకొక రకము వాడి సంతోషించవచ్చు. మీ వారికి బహుమతిగా యివ్వవచ్చు. మీ యింటిని, మనస్సును సంతోషపెట్టే సువాసనలమయం, వీటితో చేయవచ్చు. ఈ 4 సీసాలు, 4 రకాల మగువులగని మంగి సువాసనలు. ఒకరికొకసారి మాత్రం పంపబడును.

భారత్ సెంటు ఇండస్ట్రీస్, ఏలూరు, ఆంధ్ర కు ఉత్తరం వ్రాస్తే మీకు వి. పి. పోస్టుద్వారా మీయింటికే పంపబడును. SWASTIK,

ఏ విధంగానైనా వెంకట్రావు మళ్ళీ కృష్ణమోహన్‌ను తన ఆఫీసులో నే ప్రవేశింప చేద్దామనే ఉద్దేశంతో అన్నాడు

కృష్ణమోహన్ ఆలోచనలో పడ్డాడు.

"ఇప్పుడు తాను ఉద్యోగం కోసం మళ్ళీ ప్రయత్నం చేయాలి ఈరోజుల్లో ఉద్యోగం కోసం ప్రయత్నం చెయ్యటమంటే మాటలా? ఎంతమంది చదువుకున్న వాళ్ళు సరైన ఉద్యోగం లేక బాధపడటం లేదు? అదీగాక తానిప్పుడు చేస్తున్న ఉద్యోగం కూడా చాలా మంచిది. ముఖ్యంగా మేనేజరుకు తనంటే చాలా అభిమానం. అందుకనే తనకై తాను తన యింటికి వచ్చి అడుగుతున్నాడు. కాబట్టి తాను మళ్ళీ తన ఉద్యోగంలో చేరడమే మంచిది."

కృష్ణమోహన్ ఆలోచించి "సరే" అన్నాడు.

"కాని నేను ఒక 10 రోజుల దాకా ఆఫీసుకు రాలేను. నాకు కొన్ని ముఖ్యమైన పనులున్నాయి. కాబట్టి యీ పదిరోజులూ నేను సెలవులో ఉన్నట్లు వ్రాసుకోండి."

కృష్ణమోహన్ అన్నాడు.

తను వచ్చినపని ముగిసినందుకు సంతోషంతో వెంకట్రావు వెళ్ళిపోయాడు.

* * *

రోజులు గడుస్తున్నాయి. ఇంకా రెండు రోజుల తర్వాత అనుకున్న ప్రకారం కృష్ణమోహన్ ఆఫీసుకు వెళ్ళాలి "ఎట్లా? యే ముఖం పెట్టుకొని వెళ్ళటం?" ఈ ప్రశ్నలకు సమాధానం దొరక్క అతనికి పూర్తిగా మనశ్శాంతి అనేది లేకుండా పోయింది

"యేదన్నా సినిమాకు వెళ్లితే ఆ కాస్సేపు కాస్త హాయిగా ఉంటుంది."

ఈ ఆలోచన రావటంతోటే అతను సినిమాకు వెళ్ళాడు. న్యూస్‌రీలు జరుగుతుండగా ఒక అమ్మాయి వచ్చి అతని పక్కన కూర్చోటం అతను గమనించలేదు. ఆ అమ్మాయి మాత్రం అతనిని చూచి చాలా ఆశ్చర్యపోయింది

కృష్ణమోహన్ పూర్తిగా సినిమాలో లీనమైపోయాడు. అతని చేయి అతనికి తెలియకుండా పక్కన కూర్చున్న వ్యక్తి భుజం మీదకు పోయింది.

"ఏమండీ యిది మీ రెండో తప్పు. యెక్కడా ఖాళీ లేక పోవటంవలన పక్కన కూర్చున్నానుగదా అని మీదచెయ్యి వేసెయ్యటమే? మీ మొగాళ్లు ఎంతకైనా తెగుదురు,"

లేనికోపం తెచ్చిపెట్టుకొని ఆ అమ్మాయి చాలా కోపంగా అంది. అతనిచేతిని మృదువుగ భుజంమీది నుండి తీసివేస్తూ,

'శారద."

అతనినోటినుండి అప్రయత్నంగా నే ఆమాటలు వచ్చాయి. ఆ అమ్మాయినిమాడ్డం తోటే తాను తనకు తెలియకుండానే చేసిన యీ సిగ్గుమాలిన పనిని యేవిధంగా సమర్థించుకోవాలో తెలియలేదు. తనస్థలంనుండి లేచాడు వెళ్లిపోదామని.

"అతను వెళ్లిపోతాడు." అనుకోగానే అప్రయత్నంగానే "వెళ్ళకు మెంగుకు కూర్చోండి" అని అతనిచేతిని పట్టుకుంది శారద. అతను మాట్లాడకుండా ఆమె చేష్టలకు ఆశ్చర్యపోతూ కూర్చున్నాడు.

హాలులో లైట్లు వెలిగాయి. తాను చేసిన పనికి శారద చాలా సిగ్గుపడ్డది. అతనివైపు చూడకుండానే "వెళ్ళొస్తానండి" అని అతని సమాధానానికి యెదురు చూడకుండానే వెళ్లిపోయింది.

ఆ రాత్రంతా కృష్ణమోహన్‌కు నిద్ర పటలేదు. "శారద తనచేతిని పట్టుకొని కూర్చోపెట్టటం. తన చేతిని భుజంమీదినుండి మెల్లగా తీసివేయటం" మొదలైన తీయని అనుభవాలను తల్చుకుంటూ ఎప్పుడు నిద్రపోయాడో అతనికే తెలియలేదు.

* * *

అతనారోజున ఆఫీసులో అడుగుపెట్టటంతోటే అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఒక్కళ్ళూ "కృష్ణమోహన్ మళ్ళీ ఆ ఆఫీసులో అడుగుపెడతాడు." అని అనుకోలేదు. అతను యెవరివైపూ చూడకుండా తన స్థానంలోకి వెళ్ళి తనపనిలో మునిగిపోయాడు.

అదేరోజున శారద తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చింది.

"ఇప్పుడికి సిగ్గులేక మళ్ళీవచ్చినా, అభిమానంకలది కాబట్టి, శారద మళ్ళీ విడేముఖం చూపించనక్కరలేకుండా ఉండే విధంగా సీటు ఖాళీచేసి వెళ్ళిపోతుంది. అనే ఉద్దేశంతోనే యీపని చేసింది."

ఒకగంటసేపు ఆలోచించి కృష్ణమోహన్ మళ్ళీ ఉద్యోగంలో ప్రవేశించటానికీ, శారద రాజీనామా యివ్వటానికీ గల సంబంధాన్ని వివిధంగా తేల్చారు అందరూ.

ఇక అందరికీ ఒకవిషయం దొరికింది చర్చించుకోవటానికి. వాళ్లందరూ నానారకాల విధాలుగా అనుకోసాగారు. కొన్ని కృష్ణమోహన్ వినేటట్లు కొన్ని అతనికి వినపడీ వినపడనట్లు.

కాని కృష్ణమోహన్ పాపం అన్నిటినీ ఓర్పుతో సహిస్తున్నాడు చిరునవ్వుతో. యెవరేమనుకున్నా తన కేమీ సంబంధం లేనట్లు.

* * *

కొన్నాళ్లు గడిచాయి. ఆరోజున శారద తండ్రి ఆ ఆఫీసులో అడుగుపెట్టేటప్పటికి అందరికీ ఆశ్చర్యం వేసింది.

(47-వ పేజీ చూడండి)


* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా: రు. 3
స్పెషల్: రు. 5 అదనపు స్పెషల్: 8/-
ఇంగ్లీసునే వ్రాయండి.
DEEVEE & Co (M-I) CALCUTTA-40

పెరీరా వారి
షీమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
52T6

శ్రీవత్స వారి
శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేటు లిమిటెడ్) మద్రాసు-30

యువతులనుగురించి
పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవుసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి రచన ఎ. యస్. మూర్తి వెల రూ.4-50 పోస్టు ఖర్చులు ఉచితం, మూర్తి అండు వినాయకం, 33, పిటర్స్ రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీకు పోస్టుద్వారా పుస్తకము పంపబడును.

ఆవిడ వట్టిపిచ్చిదిలెండి. వాళ్ళింట్లో అంతా ఆవిడ్ని అట్లాగే అంటూ వుంటారు. ఇంతకీ మీరు వారి బంధువులన్నమాట! మీరు వస్తున్నారనే ఎదురుచూస్తున్నారు. నేను ఇట్లా వస్తుంటే, యశోదమ్మ అన్నారే, ఆవిడ నన్ను పిలిచి "ఇదిగో! ఓ అబ్బాయి! అట్లా పోతున్నావుగా వుల్నా. మా చుట్టాలు వస్తున్నారు గాని కనిపిస్తే వెంటబెట్టుకురా' అంది. నేను 'ఎవరమ్మాయ్! అది నావల్ల కాదు' అన్నాను. కాని ఆవిడ వూరుకుంటేనా? 'ఇదిగో! అబ్బీ! నా మాటవిను. వాళ్ళ దగ్గర ఓ తాయిలం వుంది. తెలుసునా!" అంది. అప్పుడు నేను "అయితే సరే! వెంటపెట్టుకు తీసుకు వస్తాను." అన్నాను. ఆవిడ పిచ్చిది కాదండి అందుచేత నాకు ఇంత వెన్నముద్ద చేతులో పెట్టింది.' అన్నాడు. చుట్టూవున్న గోపకులంతా కిలకిలా నవ్వారు. అందులో ఒక కొంటె 'ఆ వెన్నముద్ద ఏదీ? అప్పుడే తినేశావా?" అన్నాడు. "ఓరి కుంక! ఎట్లా తింటానురా! తాయిలం కోసం దాచాను" అన్నాడు కృష్ణుడు. ధర్మదకు నవ్వు ఆగలేదు. శ్రీధాముడు తల్లిని త్రోసుకుంటూ వచ్చి తండ్రివెనుక పొలంలోకి చేరాడు. కృష్ణుడు అదటున లంఘించి పొలంలోకి ఎగిరి కూర్చున్నాడు. కుంభుడు వెనక్కు జరిగాడు. నీల తల్లిచాటున నక్కి కూర్చుంది. దొంగ చూపులు చూస్తుంది. "బలరామా! ఇక్కడ నా వీపుకు సూదుల్లాగా ఏమిటో గుచ్చుకుంటున్నాయయ్యా! ఏమిటంటావు?" అన్నాడు కృష్ణుడు. "అవి సూదులు కావు. తాయిలం చూపులు" అన్నాడు బలరాముడు. అంతా మళ్ళీ గలగలా నవ్వారు. బండీ ముందుకు కదిలింది. గోగణాలు ముందుకు నడిచాయి. బండీ పోవడానికి వీలుగా రెండు పాయలుగా చీలి దారి ఇచ్చాయి. బండీ చరచరా ముందుకు నడిచింది. ఘోషం పర్వతోత్సవం వస్తున్నదని శోభాయమానంగా వుంది. వీధులు గడచి ఒక యింటిముందు బండిని ఆపాడు కృష్ణుడు. ఆపి బండీదిగి "యశోదమ్మగారూ! ఓ యశోదమ్మగారూ! ఇది యశోదమ్మగారి ఇల్లేనా? పలకరేమండీ చుట్టాలువస్తే!" అంటూ కేక వేశాడు. యశోద ఇంటిలోనుండి పరుగుపెట్టుకు వచ్చింది. "తండ్రీ! నన్ను చూస్తే నీకు సరీ ఇదిగా వుంటున్నది. ఈ పేరుపెట్టి పిలవడం ఏమిటిరా?' అంటూ వచ్చింది. వచ్చింది వచ్చినట్లు ఆగిపోయింది. ఆ తమ్ముణ్ని చూచి ఎంత కాలం అయింది! ఒక్కసారి ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "కుంభా!" అంటూ వాకిట్లోకి పరుగుపెట్టుకు వచ్చింది. అప్పటికే అంతా బళ్ళు దిగారు. యశోద కుంభుణ్ణి కౌగలించుకుంది. "కుంభా! కుంభా! ఎన్నాళ్ళకు! ఎన్నాళ్ళకు!" అంది "యశోదా! యశోదా!" అంటూ కుంభుడు గద్గదకంఠుడైనాడు. ఆ సోదరీ సోదరుల సౌదర్యాన్ని చూడగా ధర్మదకు ఒళ్ళు పులకరించింది. నీల ఆ మేనత్తను చూడడమే ఇది! శ్రీధామునకు బృందావనమే క్రొత్త! అంతా ఇప్పుడు వినోదమహానందంలో పడి తమ్ము తామే మరచిపోయినారు. రోహిణి వచ్చింది. ఆమెను రెవ్వరూ చూడలేదు. ఆవిడ అన్నది: "బాగుంది! బాగుంది! చుట్టాలు వచ్చారు. వాళ్ళకు కాళ్ళు కడుక్కొనేందుకు నీళ్ళు ఇవ్వడం లేదు! మర్యాద చేయడం లేదు. ఛీ! అంతా బాగుంది బాగుంది!". అప్పుడు అంతా లోకంలో పడ్డారు. అంతా కాళ్ళు కడుక్కున్నారు. యశోద మరదలిని పలకరించింది. నీలను చూచింది. చేతులు చాచింది. ఆ పిల్ల ఆ మేనత్త కౌగిలిలో ఒదిగిపోయింది. శ్రీధాముడు ఒంటరివాడైనట్లు నిలబడిపోయినాడు. "సరే! నీ పేరేమిటి? శ్రీధాముడా! రా! ఇక నువ్వు నాకు నేస్తానివి. అట్లా అడవులకు పోయివద్దాము, రా!" అంటూ కృష్ణుడు అతణ్ణి వెంటబెట్టుకు బయలుదేరినాడు. బయలుదేరుతూ "రోహిణీ అమ్మగారోయ్! ఇక ఈ యశోదమ్మగారు మమ్మల్ని మరచిపోతుందేమో! కొంచెం జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ వుండండి!" అన్నాడు. బాడీని దొడ్డిలోనికి తోలుకొని పోయి, ఎడ్లను కట్టి, మేత వేసి, శ్రీధామునితో వనాలకు వెళ్ళిపోయినాడు.

పోతూవున్న అతనివంక యశోద పులుకు పులుకున చూచింది. తన చుట్టూవున్న అందర్నీ మరిచిపోయింది. "రోహిణీ తల్లీ! వాడి మాటలు విన్నారా!" అన్నది. "వాడిమాటల కేమివచ్చె! చుట్టాల సంగతి చూడు" అంది రోహిణి.

కృష్ణుడు సాగిపోయినంత మేర నీలచూపులు కలువపూలు చల్లుతున్నట్లు ప్రసరించాయి. "ఏమే! పిల్ల! వచ్చి ఇంకా క్షణం కాలేదు. అప్పుడే మా వాడిమీద కన్ను వేశావు!" అన్నది రోహిణి.

నీలకు ఒడలెల్లా సిగ్గయిపోయింది.

"ఇదిగో! ధర్మదా! ఎందుకైనా మంచిది. ముందుగా చెప్తున్నాను. మావాడు దొంగ. మీ పిల్ల జాగ్రత్త!" అంది.

"తల్లీ! అంతకన్నా కావలసింది ఏమివుంది!" అన్నాడు కుంభుడు.

ధర్మద ఆనంద బాష్పాలు కురిసింది. ★

# ★ దైవనిర్ణయం ★

(31-వ పేజీ తరువాయి)

"ఏమండీ రేపు 16వ తారీకున రాత్రి 11 గంటలకు మా శారద పెండ్లి. అదే రోజు సాయంత్రం మన ఆఫీసు దగ్గరకు 'స్పెషల్ బస్' పంపుతాను. మీరంతా తప్పక రావాలి. లేకపోతే మా శారదచాలా బాధ పడుతుంది. ప్రత్యేకంగా మీ అందరినీ రమ్మనమని మరీ మరీ చెప్పింది. కాబట్టి తప్పక రావాలి"

శారద తండ్రి అందరి దగ్గరికీ వెళ్ళి తన కుమార్తె పెండ్లికి అందర్నీ ఆహ్వానించాడు ఒక్క కృష్ణమోహన్‌ని తప్ప.

ఈ విధంగా అందర్నీ పిల్చి కృష్ణమోహన్‌ను పిలవక పోవటం అతనికి చాలా అవమానకరం. అతినీచంగా అవమానింపబడటానికి కారణం తానే అవటం అప్పారావుకు చాలా బాధకల్గించింది. కాని తానేమి మాట్లాడినా యిప్పుడు లాభంలేదు. కృష్ణమోహన్‌కు చాలా కోపం వస్తుంది అనుకొని అప్పారావు మాట్లాడకుండా ఊరుకున్నాడు.

"విన్నావా! శారద పెళ్ళట మనందరం వెళ్ళాలి" ఒక ముసలి గుమాస్తా యింకొకడితో అన్నాడు. కృష్ణమోహన్‌కు వినపడేలా. వాళ్ళ మాటలధోరణి వింటుంటే కృష్ణమోహన్‌కు నవ్వు వచ్చింది.

అతను వెంటనే లేచి వెళ్ళిపోయాడు ఆఫీసుకు 10 రోజులు సెలవుపెట్టి.

"వెధవకు తిక్క బాగా కుదిరింది. ఇంత అవమానం జరిగాక బ్రతికి యేం లాభం? కాని వీడికి సిగ్గు, అభిమానం మొదలైనవి ఉంటేగా! అవే వుంటే వీడెప్పుడో యీ లోకంనుండి వెళ్ళిపోయేవాడు. యెందుకు బ్రతుకుతున్నాడు వెధవ బ్రతుకు" కృష్ణమోహన్ పాపం కలలోకూడా రెవ్వరికీ యే అపకారమూ తలపెట్టడే. ఎందుకో అతనంటే వాళ్ళకంత అసూయ.

పెళ్ళిపందిరి చాలా హడావిడిగా వుంది. శారద ఉద్యోగం చేసిన ఆఫీసులోని గుమాస్తాలందరూ మేనేజరుతో సహా వచ్చారు. అందరూ పెళ్ళి పందిట్లోకి వెళ్ళారు. పీటల మీద కూర్చున్న వరుణ్ణి చూడగానే అందరూ నిర్ఘాంతపోయారు. "ఇది నిజమా లేక కలా" అని కొందరికి అనుమానం కల్గింది. కల కాదు నిజమే.

పెళ్ళి కొడుకు నవ్వుతూ వాళ్ళ వైపు చూస్తున్నాడు.

ఎవరి మొహాన్నయితే చూస్తేనే మహాపాపం చుట్టుకుంటుందని అనుకొని శారద ఉద్యోగం మానేసింది అని అనుకున్నారో, ఎవర్నయితే శారద చాలా అవమానపర్చింది అని అనుకున్నారో అతను కృష్ణమోహన్ నెమ్మదిగా వంగి శారద మెళ్ళో మాంగల్యధారణ చేస్తున్నాడు. అందరికీ ఈ వివాహం యేవిధంగా జరిగిందో తెలియలేదు

తమతమ అభిప్రాయాలను గ్రహించి తమల్ని దగ్గరికి యేకం చేసిన తమ మేనేజరు వెంకట్రావుకి మనస్సులోనే ధన్యవాదాలర్పించారు వధూవరులు.

"అంతా దైవనిర్ణయం" అనుకున్నారు అందరూ. ★